ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేది. 14-05-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జూన్ 2వ తేదీ నుంచి భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.
2. రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
3. ఛత్తీస్ ఘడ్ బీజాపూర్ జిల్లా సరిహద్దులో కర్రెగుట్టపై ఈ రోజు జరిగిన గాలింపు చర్యలో 16 మంది మహిళలతో సహా 31 మంది మావోయిస్టులు చనిపోయారు.
4. రాష్ట్రంలో కొన్ని చోట్ల వచ్చే ఐదు రోజుల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ సూచించింది.

------------------------

**భూభారతి రెవెన్యూ సదస్సులు**

తెలంగాణ అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీ నుంచి భూభారతి చట్టంపై అవగాహన కల్పించడానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

ప్రయోగాత్మకంగా నిర్వహించిన సదస్సుల్లో మండలాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే నెల 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. నిర్దేశిత గడువులోగా భూ భారతి చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు.

**PN**

---------------------

**GOVERNOR**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు గర్నవర్నర్ జిష్ణుదేవ వర్మను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భూభారతి చట్టం అమలు గురించి గవర్నర్ కు వివరంగా తెలియజేశారు. గృహ నిర్మాణ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేసిందని నియోజకవర్గానికి 3 వేల 500 ఇళ్లు కేటాయించిందని వివరించారు. గిరిజనుల నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్ల వరకు కేటాయించినట్లు, ఐటీడీఏ పరిధిలోని చెంచు కుటుంబాలకు 10 వేల ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

**PN**

------------------

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ళు ఇస్తామని చెప్పి పది సంవత్సరాలు కాలయాపన చేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. ఈరోజు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని భట్టి విక్రమార్క

మాట్లాడుతూ. రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వైద్య శాఖకు 11,600 కోట్లు ఖర్చు పెడుతున్నామని, రాబోయే రోజుల్లో వైద్య రంగానికి మరింత నిధులు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, వారందరికీ 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

**-------- బైట్ ఉప ముఖ్యమంత్రి భట్టి ------------**

**PTC, khammam**

---------------------

**PUSHKARALU**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో రేపటి నుంచి సరస్వతీ పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. దక్షిణాదిలో కాళేశ్వరంలో మాత్రమే సరస్వతీ పుష్కరాలు జరుగుతున్నాయి. ఈ నెల 26వ తేదీ వరకు జరిగే ఈ పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. పుష్కర స్నానాల నిమిత్తం భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తులు సేద తీరేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. నదీ హారతి కోసం ప్రత్యేక వేదికను సిద్ధం చేశారు. నది ఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేపు ఆవిష్కరిస్తారు. కాగా పుష్కరాల ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ముఖ్యమంత్రి ఈ రోజు ఆహ్వానించారు.

**PTC/PP**

----------------------

**PREZ.FORCES CHIEF**

త్రివిధ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైనిక సిబ్బంది ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎపి సింగ్, నౌకా దళ అధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుని ఆపరేషన్ సిందూర్ గురించి తెలియజేశారు. తీవ్రవాదంపై భారతదేశం ప్రతిస్పందన గొప్ప విజయాన్ని చేకూర్చిందని ఇందులో సైనికులు సాహసోపేత పాత్రను పోషించారని, వారు - శౌర్యం, అంకితభావాన్ని ప్రదర్శించారని రాష్ట్రపతి ఒక సామాజిక పోస్ట్ లో ప్రశంసించారు.

**NSD**

----------------------

**CPI(M)**

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తో సహా తదనంతర పరిణామాల గురించి ప్రజలకు వివరించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్ట్ పార్టీ డిమాండ్ చేసింది. ఈరోజు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ మాట్లాడుతూ.. ఈ విషయాలపై అనేక ప్రశ్నలకు చట్ట సభలో సమాధానం రావాల్సి ఉందన్నారు.

**SHANKAR**

--------------------

**ఛత్తీస్ ఘడ్**

ఛత్తీస్ ఘడ్ సరిహద్దు బీజాపూర్  జిల్లా సరిహద్దులో కర్రెగుట్టపై జరిగిన గాలింపు చర్యల్లో 16 మంది మహిళలతో సహా 31 మంది మావోయిస్టులు చనిపోయారు. గత 21 రోజుల నుంచి జరుగుతున్న ఈ గాలింపు చర్యలు 21 ఎన్ కౌంటర్లు జరిగాయని, సీఆర్ పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ తెలిపారు. ఈ రోజు బీజాపూర్

లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు ఛత్తీస్ ఘడ్ డీజీపీ అరుణ్ దేవ్ గౌతమ్, ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కాలంలో 31 ఆయుధాలు స్వాధీనపరుచుకున్నామని జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ చెప్పారు. ఈ కాల్పుల్లో మృతిచెందిన వారిలో 28 మంది మావోయిస్టులను గుర్తించినట్లు సీఆర్ పీఎఫ్ డీజీ వివరించారు. వీరి తలపై కోటి 72 లక్షల రూపాయల నజరాన ప్రకటించినట్లు ఆయన ప్రకటించారు.

**NSD**

--------------------

**MISS WORLD**

రాష్ట్రంలో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా పోటీదారులు ఈ సాయంత్రం వరంగల్ ను, ములుగు జిల్లాలను సందర్శిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు రెండు బృందాలుగా ఈ జిల్లాలను సందర్శిస్తున్నారు. ఒక బృందం వరంగల్ జిల్లాలోని చారిత్రక ఓరుగల్లు కోటను, హనుమకొండలోని వేయి స్థంభాల గుడిని భద్రకాళి దేవాలయాన్ని సందర్శిస్తున్నారు. మరో బృందం ములుగు జిల్లాలోని చారిత్రక రామప్ప దేవాలయాన్ని సందర్శించి పేరిణి శివ తాండవం వీక్షిస్తున్నారు. కాకతీయ వంశ చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలను ఈ పోటీదారులు అధ్యాయనం చేస్తారు. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి ఆధ్యాత్మిక శోభను వీక్షిస్తారు. అనంతరం పోచంపల్లిలో ఐక్యరాజ్య సమితి ప్రపంచ వాణిజ్య సంస్థ గుర్తింపు పొందిన సుప్రసిద్ధ ఇకత్ నేత పని తీరును తెలుసుకుంటారు.

**DESK**

----------------------

**ఉపాధ్యాయులకు శిక్షణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ సహాయంతో నాణ్యమైన విద్యను అందిస్తామని జిల్లా కలెక్టర్  జితేష్ వి పాటిల్ అన్నారు. కొత్తగూడెంలోని ఆనందఖని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రాథమిక స్థాయి మండల రిసోర్స్ పర్సన్స్ వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో ఈరోజు కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..

**----------- బైట్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ------------**

**PTC- B.KGM**

----------------------

**మహబూబ్ నగర్ జిల్లా లోక్ అదాలత్**

జాతీయ లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి  పిలుపునిచ్చారు... మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో ఆయన మీడియా సమావేశం మాట్లాడుతూ...

**Byte: జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి**

**పీటీసీ/మహబూబ్ నగర్**

------------------

**WEATHER**

రాష్ట్రంలో కొన్ని చోట్ల వచ్చే ఐదు రోజుల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులకో కూడిన వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ సూచించింది. వచ్చే మూడు రోజుల్లో రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రత సాధారణ ఉష్ణోగ్రత కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు కావచ్చని  సూచించింది. పెద్దపల్లి జిల్లాల్లో గచ 24 గంటల్లో అక్కడక్కడ భారీ వర్షం కురిసింది. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 42.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.

PN

---

**వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని జూన్ 15 నుంచి మూసివేస్తామన్న ప్రచారంలో వాస్తవం లేదని ఆలయ కార్యనిర్వహణాధికారి కొప్పుల వినోద్ రెడ్డి తెలిపారు. ఆలయ విస్తరణపై భక్తులు, స్థానికులు ఆందోళన చెందవద్దని, శృంగేరి పీఠాధిపతుల అనుమతి మేరకే పనులు చేపడతామన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాన్ని భక్తులు  నమ్మవద్దని కోరారు. ఇదిలా ఉండగా విస్తరణలో భాగంగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ప్రతిపక్షాలు ఇచ్చిన పిలుపు మేరకు వేములవాడ బంద్ ప్రశాంతంగా ముగిసింది. వేములవాడ పట్టణ స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు, దుకాణాలు మూసివేసి బంద్ పాటించారు.

**పీటీసీ/రాజన్న సిరిసిల్ల**

---

**MEDAL**

కరీంనగర్ జిల్లాలోని ఎస్.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని సిరిచందన డెహ్రాడూన్ లో జరిగిన  ఏసియన్ పవర్ లిఫ్టింగ్ జూనియర్ విభాగంలో కాంస్య పథకం సాధించారు. ఏసియన్ యూనివర్సిటీ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సిరి చందనను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

**PTC/KMM**

---

**GOVERNOR:** State Revenue Minister Ponguleti Srinivas Reddy paid a courtesy call on Governor Jishnudev Varma today. During the meeting, the Minister briefed Governor in detail about implementation of the Bhu Bharati Act and the Indiramma Housing Scheme, both flagship initiatives of State Government. He informed the Governor that under Housing Scheme, the State Government is sanctioning 4.5 lakh houses this year, allocating 3,500 houses per legislative representative. The minister brought to Governor's notice that an extra 500 to 700 houses are being allotted to tribal constituencies. Furthermore, 10,000 houses are being sanctioned for Chenchu families within ITDA limits. The Minister emphasised that in first phase, houses are being prioritised for poorest of the poor. He also mentioned that Indiramma houses have been sanctioned in villages adopted by Governor in three districts. Speaking on Bhu Bharati Act, the Minister explained that it was introduced to provide a permanent solution to land-related issues that have persisted in State for past decade, an official statement said. PN

**WEATHER:** Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in Telangana during the next five days. The Meteorological Centre in its report said maximum temperatures are likely to be below normal by 2-3 degrees Celsius in Telangana during the next 3 days. Heavy rainfall occurred at isolated places in the Peddapalle district of Telangana during the last 24 hours. Rain occurred at a few places over the State during the same period. The highest maximum temperature of 42.4 degrees Celsius was recorded in Khammam, the report added. PN 8

**PREZ- FORCES CHIEF:** Chief of Defence Staff, General Anil Chauhan, along with Army Chief General Upendra Dwivedi, Chief of the Air Staff, Air Chief Marshal A P Singh, and Navy Chief, Admiral Dinesh K Tripathi, today called on President Droupadi Murmu to brief her on Operation Sindoor. In a social media

post, the President praised the valour and dedication of the Armed Forces, acknowledging their role in making India's response to terrorism a remarkable success. NSD 6

**BSF JAWAN- RETURNED:** A Border Security Force (BSF) Jawan, Purnam Kumar Shaw detained by Pakistan Rangers on April 23 after he inadvertently crossed the international border in the Ferozepur sector of Punjab, has returned to India this morning. BSF sources have confirmed the development to our Jalandhar Correspondent and said that he was handed over to Indian army through the Attari Joint Check Post in Amritsar. The handover was conducted peacefully and by established protocols. He was part of a team protecting farmers working near the border fence when detained. NSD 8

**CJI GAVAI-OATH:** Justice Bhushan Ramkrishna Gavai today took oath as the 52nd Chief Justice of India. President Droupadi Murmu administered the oath of office to Justice Gavai at a special ceremony at Rashtrapati Bhavan this morning. Justice B R Gavai succeeded Justice Sanjiv Khanna, who demitted office yesterday. Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, several Union Ministers, and judges of the Supreme Court attended the ceremony, among others.NSD 6

**MISS WORLD:** Miss World 2025 contestants are on tour now to Warangal and Historic Ramappa temple in Mulugu district. The delegates split into two separate groups is visiting the historic Warangal Fort, the 1000 Pillar Temple, and the Bhadrakali Temple, while another group is at the UNESCO-listed Ramappa Temple to witness traditional Perini dance performance. The contestants will study the culture, traditions, and history of the Kakatiya dynasty, the officials said. The Ramappa temple at Palampet in Warangal District has been conferred the tag of UNESCO World Heritage site. The two groups will explore spiritual journey by visiting Yadadri Sri Lakshminarasimha Swamy temple in Yadagirigutta and

experience the rich weaving traditions of the UNWTO-recognized Pochampally village, renowned for its iconic Ikat weaves tomorrow. DESK 11

**VACCINE:** In a step towards improving livestock health, Andhra Pradesh Chief Minister Chandrababu Naidu, launched the indigenous Lumpy Skin Disease (LSD) vaccine BIOLUMPIVAXIN, developed by Biovet, a subsidiary of Hyderabad based Bharat Biotech, at a Conclave in Vijayawada in Andhra Pradesh today. Lumpy skin disease (LSD) is a transboundary animal disease that has gained significant attention in India due to its severe impact on cattle health and the dairy industry. DESK 6

**UPSC-CHAIRMAN:** President Droupadi Murmu has appointed Dr. Ajay Kumar as the Chairman of the Union Public Service Commission. According to an Order issued by the Department of Personnel and Training, Dr. Kumar's tenure will begin on the day he assumes charge as Chairman of the UPSC. Dr. Kumar is a retired Indian Administrative Service officer from 1985 batch of Kerala cadre. He previously served as Defence Secretary from August 2019 to October 2022.NSD6

**OATH:** The four newly appointed State Information Commissioners at Telangana Information Commission were sworn in today. The Chief Information Commissioner, G. Chandrasekhar Reddy, administered oath of office to Mohsina Parveen, Boreddy Ayodhya Reddy, P.V. Srinivasa Rao and Deshala Bhoopal, in Hyderabad in presence of Chief Minister Revanth Reddy. **(URDU)MIDDAY 5**

**CPI(M):** The Communist Party of India (Marxist) has demanded Bharatiya Janata Party (BJP)-led Central Government convene a special session of the Parliament to explain to people about the Pahalgam terrorist attack and the aftermath including Operation Sindoor. CPI (M) general secretary M.A. Baby said 26 innocents were murdered point blank at Pahalgam on April 22 but the Government could not catch hold of of any of the terrorists involved in the gruesome incident in spite of claims that several steps were initiated. The Government convened an all party meeting post Operation Sindoor with Union Defence Minister Rajnath Singh claiming that the purpose of the operation was accomplished. Addressing a press conference in Hyderabad today Baby said many questions need to be answered on the floor of

the House and the Opposition can seek clarifications if a statement is made in the Parliament. SHANKER 11

**PUSHKARALU:** Chief Minister Revanth Reddy will attend Swaraswati pushkaralu in Kaleshwaram of Jaishankar Bhupalpally district beginning from tomorrow. The Chief Minister will inaugurate the Pushakar ghat on the occasion. A few cabinet ministers will participate in the programme. The endowments department made all arrangements for Swaraswati pushkaralu which comes in 14 years. The police made elaborate security arrangements in view of the pushkaralu. The pushkaralu will end on 26th of this month. PTC/PP 6

**KHELO INDIA :** On the last day of the Khelo India Youth Games, athletes delivered their best performances in Artistic Gymnastics at the Indira Gandhi Indoor Stadium in New Delhi. In the Women's Vaulting Table Final, Nishika Aggarwal from Telangana took home the gold medal. NSD

**HEADLINES**

-

1. State government to hold Awareness programmes on Bhu Bharathi Act in across the State from June 2nd .
2. Chief Minister Revanth Reddy to attend Swaraswati pushkaralu in Kaleshwaram of Jaishankar Bhupalpally district beginning from tomorrow.
3. The Communist Party of India (Marxist) demands Union Government convene a special session of the Parliament on Pahalgam terrorist attack and aftermath including Operation Sindoor.
4. Thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in Telangana during the next five days.

**ORDER**

BHU BHARATHI —GOVERNOR - PUSHKARALU – CPI(M) - CJI GAVAI OATH - UPSC CHAIRMAN -

**BREAK**

PREZ FORCES CHIEF - OATH – MISS WORLD – WEATHER —– MEDAL – KHELO INDIA – VACCINE - BSF JAWAN RETURNED - OTHER ITEMS IF ANY..